

విధులను ముగ్గుల రూపంలో పంచాయతీ కార్యదర్శుల నిరసన

మహబూబ్ నగర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రోజువారి ఆ గ్రామీణ ప్రాంతాల్లో చేసే విధులు పనుల గురించి ముగ్గుల రూపంలో తెలుపుతూ నిరసన తెలిపారు. తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్తో చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరింది. గురువారం జరిగిన సమ్మె శిబిరాలలో పలురు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, జిల్లా కార్యదర్శి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, బీఎస్పీ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చేవన్,గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తదితరులు ప్రసంగించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ న్యాయపరమైనవని వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్ ను నెరవేర్చాలని శాంతియుత రూపంలో నిరసన కొనసాగిస్తున్నామని వారు తెలిపారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 12 మే 2023

పదో మండల టాపర్‌గా సి. జాతిన్



పానగల్ : పదవ తరగతిలో మండలం తెల్లరాళ్లపల్లి లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాల పదో తరగతిలోవందకు వంద శాతం రిజల్ట్ సాధించి పానగల్ మండల్ టాపర్గా నిలిచిన లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో టాపర్ గా నిలిచి ఆ పాఠశాల విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులు పానగల్ మండల ప్రజలు ఆ పాఠశాల ఉపాధ్యాయులు యజమానిలు ప్రత్యేకంగా పాన్గల్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ కాకం అంజనేయులు, శేఖర్ యాదవ్ తెలిపారు.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ లేనట్టేనా?

- పాలమూరు..రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్
- ముఖ్యమంత్రి షాద్‌నగర్ ఎన్నికల ప్రకటన మోసమేనా?



> మహబూబ్ నగర్ ప్రజలు షాద్‌నగర్ ఎత్తి పోతల పథకం కోసం పోరాటం మొదలు పెట్టినపుడు తెరాస పార్టీ ఉనికిలో లేదు. ఆ పథకం పాలమూరు.. రంగారెడ్డి ఎత్తి పోతల పథకంగా పేరు పొంది పెద్ద ఎత్తున ప్రచారం ఉద్యమం జరిగినపుడు ఆ ఉద్యమంలో టీఆర్ఎస్ పార్టీ పని చేయలేదు. ప్రజా సంఘాలు నడిపిన ఉద్యమాలలో టీఆర్ఎస్ లీడర్లు వేదికలు ఉపయోగించుకుని తెలంగాణ రాగానే ఈ పథకం మొదటి ప్రాధాన్యతతో చేపడతామని పలికారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాక ముందే ప్రజా ఉద్యమం కాంగ్రెస్ పార్టీని ఒప్పించి 72 జీఓ సాధించింది. ఈ జీఓ సాధనకు బీఆర్ఎస్ పార్టీ చేసింది కూడా ఏమీ లేదు. 2013లో కాంగ్రెస్ పార్టీ పనులు ప్రారంభించనందున ఆ అవకాశం తెరాస కు వచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నష్ట పోయిన మహబూబ్ నగర్ జిల్లాకు న్యాయం చేయటం లో ఘోరంగా విఫలమైందని రైతులు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అధికారం చేపట్టిన వెంటనే 72జీఓ ప్రకారం జూరాల నుంచి పనులు మొదలు పెట్టి మూడు సంవత్సరాలలో పూర్తి చేసి ఉంటే ఏ వివాదాలు వచ్చి ఉండేవి కావు. తెరాసపార్టీ, ఆ పార్టీ చేతి లోని ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లాకు తీరని అన్యాయం చేశారని పలువురు ఆరోపణ . ఎన్నో తప్పులు చేశారు. కృష్ణా నది నీటి వాటా సాధన వదిలేశారు. జీవన రేఖ వంటి మంచి పథకాన్ని నిర్జీవం చేసి దబాయింపు ప్రచారాలతో మోసం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత మహబూబ్ నగర్ జిల్లాకు జరిగిన నష్టమే అటు ప్రాణహిత చేవెళ్ల రీడిజయిన్ వల్ల రంగారెడ్డి జిల్లాకు జరిగింది. ఇపుడు కనీసం పాలమూరు..రంగారెడ్డి ఎత్తి పోతల పథకం తో అయినా రంగా రెడ్డి జిల్లాకు కృష్ణా నది నీరు దక్కుతాయి అనుకుంటుండగా ఆ పథకాన్ని ఉదండా పూర్ దగ్గర ఆపి రంగారెడ్డి జిల్లా కు మరో మోసం చేశారు. ఈ రెండు జిల్లాలు రాష్ట్రానికి అధిక ఆదాయం, మానవ శ్రమ ఇస్తున్న కారణంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాల హక్కులు ఈ జిల్లాలకు దక్క కుండా అడ్డుకుంటున్నదా. 1995లో అప్పటి ముఖ్య మంత్రి జిల్లా శాసన సభ్యులను సమావేశ పరిచి ఏమి చేయక పోయినందు వల్లనే కృష్ణ నీటి కోసం మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ పోరాటం మొదలు పెట్టింది. ఆ తరువాతే అందరూ అందుకున్నారు. నీటి కోసం కటకట పడి పొరందుకున్న ఈ జిల్లాకు నీటి న్యాయం దక్కలేదు. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. అప్పటి ప్రభుత్వాలను, శాసన సభ్యులను అడ్డంగా తిట్టిన తెరాస శాసన సభ్యులు ఇపుడు ప్రజలకు ఏమి జవాబు చెబుతారు. జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కన్నా ముందు చేపట్టిన పథకాలు తప్ప, ఆ కాల్వ నీరు అడ్డ దిడ్డంగా మలుపటం తప్ప ఏ ఒక్క పెండింగ్ పనీ ఈ ప్రభుత్వం చేపట్ట లేదు. పూర్తి చేయ లేదు. నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉదండా పూర్ రిజర్వాయర్ల పనులు నలభై నుండి డెబ్బై శాతం పెండింగ్ ఉన్నాయి. అవి ఈ మూడు నెలలలో పూర్తి చేయటం అసాధ్యం. ఒక వేళ ఇంత తక్కువ సమయంలో పూర్తి చేసేది వుంటే ఎందుకు ఇంత జాప్యం చేశారు.. అయిదు పంపులు నడిస్తే నే అరకొర నీరు తీసుకునే పరిస్థితి ఉండగా రెండు పంపులతో నీరు తీసుకుంటే సరిపోతుందా.. మహబూబ్ నగర్ జిల్లా ప్రజల పట్ల ఇంత చులకన భావం ఎందుకు.. ఉదండాపూర్ నుండి 575 లెవల్ కంటే తక్కువ లెవల్ భూమికే నీరు పారించటం కుదురుతుంది. పడమటి మహబూబ్ నగర్ ఎగువ ప్రాంతాలు నీటి కోసం కటకట పడుతాయి.. కొత్త సచివాలయంలో ముఖ్య మంత్రి ఎన్నికల జిమ్మిక్కుగా మాత్రమే సాగు నీటి సమీక్ష చేశాడని ప్రజలు ఆరోపించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా అచ్చంపేట కు అమ్రాబాద్ కు నీరు ఇచ్చే అవకాశం ఉండగా తొమ్మిది ఏండ్లు ముగిసిన తరువాత ఇప్పుడు అచ్చంపేట కాలువ అంటే అవమానం చేయటానికే నా అనే ప్రశ్న కూడా వస్తుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో మహబూబ్ నగర్, అదిలాబాద్ జిల్లాలు అనేక విధాలుగా వెనుక పడి ఉన్నాయని నీతిఆయోగ్ నివేదిక తేట తెల్లం చేసింది. ఒక్క సారి కూడా మహబూబ్ నగర్ జిల్లా వెనుక బాటును ముఖ్యమంత్రిసమీక్ష చేయ లేదని తెలిసి పోయింది. ఇప్పటి కైనా జూరాల నుంచి నీరు తీసుకుని పడమటి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలలో ప్రతి నియోజక వర్గంలో కనీసం పది టీఎంసీ నీరు నిలిపే రిజర్వాయర్లు నిర్మించాలి జిల్లాలోని అన్ని సాగు నీటి పథకాలలో నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే దాకా ప్రజలకు వాస్తవాలు వివరిస్తూ ప్రచార ఆందోళనలు నిర్వహిస్తూనే వుంటాం. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే సభ్యులు, మంత్రులు ఒక్కరు కూడా లక్ష్మీ దేవి పల్లి రిజర్వాయర్ చేపట్టాలని అడగక పోవటంలో వారి ప్రయోజనాలు ఏమిటో ప్రజలు సులభంగానే గ్రహించగలరు.

కాంగ్రెస్ ఎల్‌డీఏం కోఆర్డినేటర్ గా జహీర్ అఖ్తర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



కాంగ్రెస్ పార్టీ లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ (ఎల్డీఎం) చేవెళ్ల కో ఆర్డినేటర్ గా జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మైనార్టీ విభాగం జిల్లా చైర్మన్ జహీర్ అఖ్తర్ నియ మితులయ్యారు. ఈ మేరకు గురు వారం ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేష్ లిలోతియా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కాంగ్రెస్ పార్టీలో భాగస్వామ్యం కల్పించడం, వారి నాయకత్వాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. హైదరాబాద్లో ఈనెల 11, 12 తేదీల్లో ఎల్డీఎం కోఆర్డినేటర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన ఏఐసీసీ, టీపీసీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. చెవెళ్ల నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జహీర్ అక్తర్ ను బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు ఘనంగా సన్మానం చేశారు.

అత్యాచారం నిందితుల రిమాండ్ కు తరలింపు

నవతెలంగాణ -జడ్చర్ల

నకిలీ బంగారం తమ గంట కట్టారని కోపంతో ఆంధ్ర ప్రదేశ్ చెందిన ఇద్దరు మహిళలపై గ్యాంగ్ రేప్ పాల్పడిన నిందితులను గురువారం జడ్చర్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. స్థానిక సీఐ రమేష్ బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం చెందిన లక్ష్మీ అనే మహిళ జడ్చర్ల మండలంలోని కోడుగల్ సమీపంలో ఒక మామిడి తోటలో నాలుగేళ్ల క్రితం పని చేసిందని అక్కడి నుంచి బాలనగర్ మండలం నేరలపల్లి గ్రామం దగ్గర మరో మామిడి తోటలో పని కుదిరింది అన్నారు. అయితే కోడుగల్ తోట దగ్గర పనిచేస్తున్న సమయంలో నెక్కొండ గ్రామానికి చెందిన బాలస్వామి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందని పేర్కొన్నారు. లక్ష్మికి అచ్చంపేటలో దొంగ బంగారం అమ్మే ముఠాతో పరిచయం ఉండడంతో బాలస్వామిని డబ్బులు ఉంటే తక్కువకు బంగారం అమ్మవారు తెలుసునని నమ్మబలికింది. రెండు నెలల క్రితం బాలస్వామి రెండు లక్షల రూపాయలు ఇవ్వగా కొంత బంగారాన్ని ఆయనకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అది కాస్త నకిలీ బంగారం కావడంతో కోపం పెంచుకున్న బాలస్వామి ఒక పథకం ప్రకారం లక్ష్మమ్మతో మరింత బంగారం కావాలని నమ్మబలికించి ఇదివరకు బంగారం అంటగట్టిన ముఠాను రప్పించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని అన్నారు. ఇదే క్రమంలో ఈనెల ఎనిమిదో తేదీ సదర్ గ్యాంగ్ కల్వకుర్తి రావడంతో నెక్కొండ గ్రామానికి చెందిన కురువ నరేష్ శ్రీశైలం ప్రవీణ్ శేఖర్ గణేష్ లతోపాటు జడ్చర్ల చెందిన చాకలి వంశీ స్కార్పియో వాహనం తీసుకుని అక్కడికి చేరుకున్నారన్నారు. నకిలీ బంగారం తీసుకొచ్చిన రమేష్ రమణమ్మ గంగమ్మలను కల్వకుర్తి సమీపంలోని జెపి నగర్ దగ్గర స్కార్పియో వాహనంలో తీసుకొని కోడుగల్ సమీపంలోని రవి కుమార్ అనే వ్యక్తి తోటకి తీసుకొచ్చారని తెలిపారు. అదే రోజు రాత్రి వరకు ఇద్దరు మహిళలతో పాటు మరో వ్యక్తిని చిత్రహింసాల గురిచేసిన నిందితులు రాత్రి గంగమ్మ రమణమ్మలను వేరువేరుములలో ఉంచి అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. 9వ తేదీ రాత్రి అక్కడి నుంచి బయటపడ్డ రమేష్ గంగమ్మలు గ్రామస్తుల సహాయంతో జడ్చర్ల పోలీస్ స్టేషన్ చేరుకుని ఫిర్యాదు చేయగా గురువారం జడ్చర్ల రైల్వే స్టేషన్ సమీపంలో మూడు ద్విచక్ర వాహనాలపై వెళున్న నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని పేర్కొన్నారు. నిందితుల్లో లక్ష్మమ్మ స్కార్పియో డ్రైవర్ వంశీయులు పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోరదని ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

యువకులలో ఉన్న నైపుణ్యత వెలికి తీయడానికే గ్రామీణ క్రీడలు : ఎంపీపీ సుదర్శన్



మిడ్జిల్ : గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువకుల నైపుణ్యతను వెలికితీయడం కోసమే కేసీఆర్ గ్రామీణ క్రీడా పోటీలను ఈనెల 16,17,18 మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ లో జడ్పీటీసీ శశిరేఖ బాలు తో మండల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించే ఉద్దేశంతో మండల స్థాయిలో సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాలిబాల్,ఖోఖో, కబడ్డీ క్రీడలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో నుండి ఒక్కో టీమ్ ను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, ఎంపిడిఓ సాయి లక్ష్మి , రామ్ లాల్ నాయక్, హైస్కూల్ రవి కుమార్, పిఈటీ లు పరుషరాములు, రాము, తదితరులు పాల్గొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ ఫోను నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. 99853 42039, 86392 43339 సంప్రదించాలని కోరారు.

ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సాయం అందజేత



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన దశరథం కూతురు జ్యోతి ,చెన్న వెళ్లి గ్రామపంచాయతీకి చెందిన మహమ్మద్ నయుం పాషా కూతురు ఐషా సిద్దిక , మండలంలోని నాన్ చెరువు గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ బిబియా నాయక్ కూతురు స్వరూప, కల్లేపల్లి గ్రామపంచాయతీకి చెందిన కొండుజు మాధవచారి కూతురు మధుమిత, మల్లెపల్లి గ్రామపంచాయతీ లోని సోమ్లా తాండకు చెందిన హతిరామ్ నాయక్ కుమార్తె మమత వివాహానికి బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఒక్కొక్కరికి 10,000/-రూపాయల చొప్పున మొత్తం 50,000/- రూపాయల ఆర్థిక సాయన్ని యువసేన సభ్యుల ద్వారా ఆయా కుటుంబాలకు నేరుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ మహేందర్ నాయక్ ,ఎంపీటీసీ వెంకట్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిటిసి రాజయ్య, కల్లేపల్లి ఎంపీటీసీ రఘునందన్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డ్ మెంబర్ రాజు నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి

బాలానగర్ : చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి.మన స్థితిలో మరొకరు మృతి. చెందిన ఘటన బాలానగర్ మండలం పరిధిలోని నందారంలో గురువారం చోటుచేసుకున్నది.ఎస్సై జయ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నందారం గ్రామానికి చెందిన శివయ్య (50) గురువారం ఉదయం చేపల వేటకు వెళ్లి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మోతీ ఘనపూర్ గ్రామంలో మధ్యప్రదేశ్ కి చెందిన బెంజలాల్ అనుమాన స్థితితో మృతి చెందటంతో రెండు శివాలయం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై జయప్రద తెలిపారు.

అత్యుత్తమ ఫలితాలు మాస్టర్ మైండ్ హైస్కూల్ ప్రతిభ

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంగళరావు కాలనీలో మాస్టర్ మైండ్ స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 9.8 హేమవర్ధన్ తరుణ్ సాధించారు .9.7 లో, వి శ్రీహిత 9.3లో అక్షిత, వైష్ణవి ,శ్రీమణి ,దీపక్, ప్రణీత, మంచి ఫలితాలను సాధించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ గతంలో కరోనా కారణంగా విద్యార్థులు పాఠశాలలకు రాకుండా ఉన్నారని ఇంటి దగ్గర ఉన్నటువంటి విద్యార్థులు చదువుకు దూరంగా ఉన్నారని తెలిపారు. చదువును కాస్త దూరంగా ఉంచడం ద్వారా ఈ సంవత్సరం విద్యార్థులు ఎక్కువ ర్యాంకులు సాధించలేదన్నారు. మా పాఠశాల నందు తక్కువ విద్యార్థులతో వెనుకబడినటువంటి విద్యార్థులతో చదువును కొనసాగిస్తూ వారి పట్ల ప్రత్యేక ప్రణాళికను కలిగి ఉండి వారిని ప్రోత్సహించడం జరిగిందని ఆయన అన్నారు.

శివారు కాలనీలను వేగంగా అభివృద్ధి చేస్తా

- మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్
- జిల్లా కేంద్రం ఊహించని విధంగా విస్తరిస్తోంది
- పాలకొండ, సగర కాలనీ పర్యటన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శివారు ప్రాంతాల్లో కొత్తగా వెలసిన కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక క్రీడలు యువజన సర్వీసులు సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ మహా నగరంగా అభివృద్ధి చెందుతూ ఉందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాలకొండ వార్డ్ పరిధిలో ఉన్న సగర కాలనీలో మంత్రి పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నా మని అందులో భాగంగా దశలవారీగా అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామన్నారు. సగర కాలనీలో రోడ్లు, కల్వర్టు నిర్మాణంతోపాటు ఇంటింటికి సత్వరం తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం ఊహించ నంత వేగంగా విస్తరిస్తోందన్నారు. పెరుగు తున్న కాలనీలు, జనావాసాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పట్టణంలో శిల్పారామం, కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్, నైట్ సఫారీ, నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్, ఐలాండ్, మన్యంకొండ, ఐటీ టవర్ పట్టణానికి తల మానికంగా ఉన్నాయన్నారు. పట్టణాన్ని ఆనుకొని సుమారు 28 వేలకు పైగా అర్బన్ ఫారెస్ట్ ఉండడం మహబూబ్ నగర్ వాసుల అదృష్టమని... రాష్ట్రంలో ఇలాంటి అవకాశమే ఎక్కడా కూడా లేదన్నారు. ఐటీ కం ఎనర్జీ పార్క్ వల్ల వేలాదిగా ఉద్యోగాల కల్పన ఉండబోతుందని... భవిష్యత్తులో జిల్లా కేంద్రం ఉద్యోగ ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్ గా నిలువ బోతోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ నరేందర్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, స్థానికులు తిరుమలేష్, లక్ష్మయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

- ఎమ్మెల్యే కొప్పులమహేశ్ రెడ్డి



నవతెలంగాణ-గండీడ్

సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశాడనిపరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు.గురువారం మండలపరిధిలోని లింగాయపల్లి, సాలార్ నగర్,పెద్దవార్వాల్,చిన్నవార్వాల్,రుసుంపల్లి, కొమ్మిరెడ్డిపల్లి, అశిరెడ్డిపల్లి, అంచన్ పల్లి,జంగంరెడ్డిపల్లి,గండీడ్ లల్లో మూడవరోజుపల్లెబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం గ్రామాల్లోబీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. పెద్దవార్వాల్ లో క్రీడా ప్రాంగణం,వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. రైతుబీమా, రైతుబంధు,వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు వంటి పథకాలు తీసుకొచ్చి రైతులకు అండగా నిలిచారన్నారు.రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి,ప్రతి ధాన్యంగింజను కొనుగోలు చేస్తున్నామన్నారు. త్వరలో రుణమాఫీ చేపడతామన్నారు. అనంతరం బీరప్ప జాతరకు50,000 విరాళం అందించారు.కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీఈశ్వరయ్య గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,తహసీల్దార్ జ్యోతి,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ అశోక్ గౌడ్ రామ్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,రైతుబంధుసమన్వయ సమితి మండల అధ్యక్షుడుగోపాల్,మండల బీఆర్ఎస్అధ్యక్షుడు పెంట్యానాయక్,సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, నగేష్,రమేష్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు,వివిధ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన జాతీయ సదస్సు

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భుజంగ రెడ్డి విశ్రాంత జిల్లా విద్యాధికారి శివార్చక విజయ్ కుమార్, పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు సాహిత్యంలో ఉత్పత్తి వృత్తులు- అధ్యయనం అనే అంశంపై ప్రిన్సిపల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ అధ్యక్షతన రెండో రోజు సదస్సు కొనసాగింది. వివిధ ఉత్పత్తి వృత్తులపై 15 మంది పత్ర సమర్పణ చేశారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భుజంగ రెడ్డి విశ్రాంత జిల్లా విద్యాధికారి శివార్చక విజయ్ కుమార్, పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ...ఈ సమాజానికి ఉత్పత్తి వృత్తి వారు పౌష్టికమైన ఆహారాన్ని అందించారని తెలిపారు. అదేవిధంగా వస్త్రాలను, నాగలిని, కర్రను, కుండలను, ఆభరణాలను,కలప తయారీ వస్తువులను, ఇండ్లను, రాజభవనాలను,కోటలను, దేవాలయాలను, శిల్పాలను, ప్రాజెక్టులను అందించారన్నారు. పంటలను పండించి ఈ దేశానికి అన్నం పెట్టారని కొనియాడారు. తెలుగు కవులు తమ సాహిత్యంలో ఈ ఉత్పత్తి వృత్తుల గొప్పతనాన్ని చెప్పారు. అలాగే ప్రపంచీకరణ వలన నష్టపోయిన వృత్తికారుల గురించి కూడా బాధాతప్త రచనలు చేశారని విశ్లేషించారు. ఈ దేశంలో వృత్తులను అవసరమైన ప్రజలకు కొనసాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైసూర్ యూనివర్సిటీ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, కళాశాల సిపిడిసి మెంబర్ గాడి సురేందర్ గారు, బీసీటీఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ గారు, కవులు రచయితలు పాల్గొన్నారు. అలాగే కళాశాల అధ్యాపకులు కృష్ణయ్య, నాగరాజు, శివ, రామకృష్ణ, నాగలింగం, స్వప్న, రాధాకుమారి, గోవిందుయాదగిరి, నాగరాజు, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పిఎఫ్,ఈఎస్ఐ చట్టానికి తూట్లు : ఏఐటీయూసీ



మహబూబ్ నగర్ : కార్మికుల సంక్షేమానికై తెచ్చిన పిఎఫ్ ఈఎస్ఐ చట్టం స్ఫూర్తికి ఏజెన్సీ కాంట్రాక్టర్లు తూట్లు పొడుస్తు న్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ విమర్శించారు. గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో మహబూబ్నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించే పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరించాలన్నారు. సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిజిహెచ్ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ రాం కిషన్ కి కార్మికులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శానిటరీ, భద్రత,రోగుల సంరక్షణకై ప్రభుత్వ టెండర్లలో ఎంపికైన సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ 10 నెలలు గడుస్తున్న కార్మికులకు సక్రమమైన పద్ధతిలో వేతనాల్లో పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో తీవ్రమైన అలసత్వం అక్రమాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం 15600 బేసిక్ వేతనంపై కార్మికుల వాటా 12 శాతం యజమాని వాటా 13 శాతం ప్రకారం దాదాపు 3000లకు పైగా పిఎఫ్ ఖాతాలో జమ చేయాల్సి ఉంది. కానీ గుత్తేదారు కేవలం 6,650 రూపాయలు బేసిక్ వేతనంపై రెండు వాటాలు కలిపి 800 నుండి 1000 రూపాయల వరకు చెల్లిస్తున్నారు.12093 రూపాయల కార్మికుల సగటు వేతనానికి కాను కేవలం 11 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి యూనియన్ నేతలు, కార్మికులు బి. చెన్నయ్య, మొగులయ్య, వీరాంజనేయులు, యాదయ్య, యుగంధర్ రెడ్డి, భీమయ్య,నరేష్, పద్మ, నాగమ్మ, లక్ష్మమ్మ, సత్యమ్మ,మంగమ్మ,సాయమ్మ, శిరీష, ఇందిరా,లక్ష్మి, తిరుపతమ్మ,సక్రి బాయ్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్రాయాత్రికుడికి ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పవిత్ర మక్కా షరీఫ్ ఉమ్రాయాత్ర చేయడానికి అవకాశం రావడం అదృష్టమని ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మోసీన్ ఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్ లో ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మోసీన్ ఖాన్ ఆధ్వర్యంలో ఉమ్రాయత్రకు వెళుతున్న మున్సిపల్ పరిధిలోని ఎదిర రెవెన్యూ వార్డుకు చెందిన జర్నలిస్టు మక్బూల్ పాషా ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం ప్రముఖులు మక్బూల్ పాషా ను పూలమాలలు, శాలువాలు, మహెరుమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మోసీన్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ముస్లిం హజ్ యాత్ర, ఉమ్రా చేయడానికి కోరుకుంటారని. కాని కొంతమందికే ఆ అవకాశం దక్కుతుందన్నారు. మక్కా, మదీనాలో దేశం, రాష్ట్రం, జిల్లా ప్రజల క్షేమం కోసం దువా చేయాలని కోరారు. ఉమ్రాయాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాదీ, జామీయ మజీద్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్ సనా, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మక్బూల్, సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ రఫిక్ పటేల్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ షబ్బీర్ అహ్మద్, ఈద్గా కమిటీ కార్యదర్శి హఫీజ్ ఇద్రీస్ పాటు ఆయా ముస్లిం సంఘాల ప్రతినిధులు మహ్మద్ ఎక్బాల్, మిర్జా ఖుద్దూసేగ్, పాన్షకల్ మహమూద్, ఫసివుల్లా బేగ్, అబ్దుల్ హక్. అజహర్ తదితరులు పాల్గొన్నారు.

10/10 జిపిఎలో కృష్ణవేణి హైస్కూల్ ప్రతిభ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరాపార్క్ దగ్గర ఉన్నటువంటి కృష్ణవేణి హై స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష ఫలితాలు వచ్చాయి. ఇందులో 10/10 జిపిఏ సాధించిన ఎన్ రేణు తేజ 958 జిపిఎస్ సాధించిన విద్యార్థిని విద్యార్థులు గాయత్రి ,సమిత్ ,శ్రావణ్, నాతిక్, 9.7 నందు ప్రీతిక 9.5 నందు సైబ సబ్రీన్ హర్షిత, ఫాతిమా లు మంచి ప్రతిభ కనబరిచారు. వీరిని ప్రిన్సిపల్ ఎం మూర్తి పాఠశాల యాజమాన్యం అభినందించారు

పది పరీక్ష ఫలితాలో అనూస్ హై స్కూల్ హవా

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ అకాడమీ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి 2023 పరీక్షల్లో అనూస్ అకాడమీ హై స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించారు. 10/10 జిపిఏ సాధించిన 4 విద్యార్థులు, కే అక్షిత, సహిస్తా తహినీయత్, ప్రణతి, వై, సిరి, అద్భుత ఫలితాలను సాధించారు. 9.8 సాధించిన విద్యార్థులు 5 మంది విద్యార్థులు, 9.7 ఐదు మంది విద్యార్థులు, 9.5 ఆరుగురు విద్యార్థులు, 9.3 ఆరుగురు విద్యార్థులు, 9.2 ఎనిమిది మంది విద్యార్థులు, 9 జిపిఏ ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. మిగతా విద్యార్థులు అందరు కూడా అద్భుతమైన రిజల్ట్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను అనూస్ మేనేజింగ్ డైరెక్టర్స్ అనుజ్ఞ రెడ్డి, అరుణ రెడ్డి, రెడ్డి, స్వాతి రెడ్డి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ కరోనా పరిస్థితిలో విద్యార్థులు చదువును చాలామంది మర్చిపోయారని తెలిపారు. అటువంటి పరిస్థితులలో విద్యార్థులను సరైన క్రమంలో బోధిస్తూ వారిపై ప్రత్యేక చొరవ తీసుకొని చదివించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులను వారు అభినందించారు.





క్రీడలు మానసిక సంతోషాన్ని కలిగిస్తుంది : ఎమ్మెల్యే

కొత్తకోట : క్రీడలు మానసిక సంతోషాన్ని కలిగిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోటలో ఆరోగ్య వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. సుమారు 19 రోజులపాటు క్రికెట్ పోటీలు కొనసాగాయి. ఈ పోటీల్లో విన్నర్ గా మక్తల్ చెందిన నర్సింహ జట్టు, రన్నర్ గా కొత్తకోటకు గుంత శివ జట్టులు నిలిచాయి. వీరికి మొదటి బహుమతి లక్ష రూపాయలు నగదును దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్పాన్సర్ చేశారు. రెండవ బహుమతిగా 50వేలు సింగిల్ విండో అధ్యక్షుడు కొట్టం వంశీధర్ రెడ్డి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రవణ్ కుమార్ రెడ్డి, వ్యవస్థాపకులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు అయ్యన్న, సంధ్య రవీందర్ రెడ్డి, నాయకులు బాలకృష్ణ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
శుక్రవారం 12 మే 2023

వ్యాధులపై ఉద్యోగులందరికీ అవగాహన

వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు ఉద్యోగులందరికీ అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. బిపి షుగర్ థైరా యిడ్ గుండెజబ్బుల కు సంబంధించిన వ్యాధులపై డిఎంహెచ్వో డాక్టర్ రవిశంకర్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ మేజిస్ట్రేట్ తేజస్ నందు లాల్ పవార్ ఉన్నతమైన ఆలోచనలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం హార్ట్ ఫుల్ ఆఫ్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ ఆంజనేయులు మెడి టేషన్ మీద యోగా పట్ల ,డాక్టర్ లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు. సిడి కార్యక్రమం పట్ల కూడా సంపూర్ణమైన అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ఆర్డీవో పద్మావతి జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి, ఇస్మాయిల్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ పంపిణీలో డబల్ డ్రామా



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం నాడు పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణీలో భాగంగా తీసిన లక్కీ డ్రిప్ కార్యక్రమంలో ఇండ్లు ఉన్న వారికే డబల్ బెడ్రూమ్ ఇండ్లు పంపిణీ చేశారంటూ, దళిత బంధు వచ్చిన వారి పేర్లు కూడా అర్హత లిస్టులో చేర్చడం వల్ల వారికి కూడా ఇప్పుడు డబల్ బెడ్రూమ్ ఇల్లు వచ్చిందని ఒకసారి లబ్ది పొందిన లబ్ధిదారుల జాబితాను మళ్ళీ జాబితాలో చేర్చడం వల్ల వచ్చిన వారికే డబల్ బెడ్రూమ్ దళిత బంధు వచ్చినవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చెశారు. ఐదవ వార్డ్ కు చెందిన మహిళలు ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కీ డ్రాలో అర్హత సాధించిన వారు తెలంగాణ ప్రభుత్వం అందించిన దళిత బంధు పథకంలో లబ్ది పొందారు. అలాంటివారు మళ్ళీ ఇప్పుడు డబల్ బెడ్రూమ్ ఇండ్లలో లబ్ది పొందారు. ఎలాంటి లబ్ది పొందని మాకు ఎందుకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు అని డబల్ బెడ్రూమ్ ఇండ్ల అర్హత లిస్టులో మా పేరు ఎందుకు చేర్చలేదంటూ ప్రశ్నించారు. లిస్టు తయారీలో అవకతవకలు జరిగాయని తిరిగి లిస్టు తయారు చేసి మళ్లీ డ్రా తీయాలన్నారు. మాకు న్యాయం జరగకపోతే మేము ఆత్మహత్య చేసుకుంటామని తెలిపారు. గాంధీనగర్ వాటర్ ట్యాంక్ దగ్గర మాకు అన్యాయం జరిగిందంటూ పలువురు ఆరోపించారు.



ఐదో వార్డుకు చెందిన బి స్వాతి భర్త రవికుమార్ గౌడ్ ఇంటి నెంబర్ 27- 414 ఇందిరా కాలనీ లో తన తల్లి దగ్గర ఉంటుందని తన పేరును రిజెక్ట్ లిస్టులో ఉంచారని ఫైనల్ ఎంక్వయిరీ లో ఈమె ఆ ఇంటిలో తనతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా నివసిస్తున్నారని ఆమె తెలిపారు పెళ్లి చేస్తే భర్త ఇల్లు పరిగణలోకి తీసుకుంటారు. తల్లిదండ్రుల ది పరిగణలోకి ఎందుకు తీసుకుంటారని ఆమె ప్రశ్నించారు. ఇదంతా కావాలని చేశారని ఫైనల్ లిస్టులో డబల్ డ్రామా జరిగిందని ఆమె తెలిపారు. 1/ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన 2/ఐదో వార్డు బి స్వాతి

,మండ్ల మనికేశ్వరి భర్త రాఘవేంద్ర ఇంటి నెంబరు 1-99 బాల్ నగర్ లో అద్దెకు ఉంటున్నారు. ఇతను ఒక మొబైల్ షాప్ లో పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు ఉందని రిజెక్ట్ చేశారని తెలిపారు. ఆ ఇందిరమ్మ ఇల్లు మా అత్తగారిద్దని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, హైదరాబాద్ ఉంటున్నారని మా అత్తగారి మాకేం సంబంధమని ఎదురు ప్రశ్నించారు. నాకు చాతి ఆపరేషన్ జరిగిందన్నారు.ఈ ఆపరేషనుకు కూడా దాతలు సహకరించి చేశారన్నారు. నాకు తల్లిదండ్రులు ఎవరు లేరని తెలిపారు.

డబల్ బెడ్ రూమ్ కు దరఖాస్తు చేసుకున్న లిస్టులలో నా పేరు రాలేదు

నాలుగవ వార్డుకు చెందిన సిరిగిరి తిరుపతమ్మ నర్సింహాయపల్లిలో నివాసం ఉంటున్నాను. గతంలో డబల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్న లిస్టులో నా పేరు లేదని గూడు లేని నాకు అన్యాయం చేశారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నా భర్త నన్ను వదిలేసి దేశ సంచారై ఉన్నాడని 11 సంవత్సరాల పాపను పోషించుకుంటూ ఇల్లు గడవడానికి కూలి పనులకు వెళుతున్నానని ఒంటరినైనా మహిళ అని చూడకుండా నాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె విలపించింది

సిరిగిరి తిరుపతమ్మ, నర్సింహాయపల్లి,నాల్గోవ వార్డు

విద్యార్థులకు ఘన సన్మానం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వ వార్డుకు చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు, సాహితీ కళావేదిక సభ్యులు కలిసి గురువారం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, శంకర్ గౌడ్ ,30వ వార్డు సభ్యులు విజేత రాములు, చందు యాదవ్, నరసింహ, కురుమయ్య, రవీందర్ గౌడ్, గురు రాజ్, వెంకటేశ్వర్లు, పయ్యావుల కృష్ణయ్య, తోపాటు సాహితీ కళావేదిక సభ్యులు రాములు రాజశేఖర్ బండారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీఎం క్రీడాకప్ సంబరాలను విజయవంతం చేయండి : ఎంపీపీ

పెబ్బేర్ : ఈనెల 16నుండి 17వరకు మండల స్థాయిలో పోటీల సీఎం క్రీడాకప్ సంబరాలను విజయవంతం చేయాలని ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి కోరారు. గురువారం పెబ్బేర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శైలజ కురుమూర్తి, అధ్యక్షతన మండల క్రీడా కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఉప తాసిల్దార్ జయసింహ, ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్, పంచాయతీ రాజ్ ఏఈ రమేష్ నాయుడు హెడ్ మాస్టర్ మోయినొద్దిన్, కుర్మయ్య అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ విజయలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయులు మైనుద్దీన్ కురుమయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏ సమ్మె

వీపనగండ్ల : మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయం ముందు వీఓఏ ల సమ్మె 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల వీఓ ఏ లా సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డ్స్ గుర్తింపు కార్డు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని వివిధ రూపాలలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఓఏ లు నాగయ్య, రామస్వామి, కొమ్ము రవి సత్యం, నాగలక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు

నిరుపేద కుటుంబానికి ఇల్లు ఏర్పాటు

పానగల్ : పాన్గల్ మండలం కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బాలరాజు పోలీస్ స్టేషన్ సి వర్ కు పానగల్ ఎస్సై నాగన్న సహకారంతో దాతలు దగ్గర ఇరాలు వసూలు చేసి 10 లక్షల విలువ గల నిరుపేద బాలరాజును నిర్మించారు. ఇళ్లను గురువారం ఇంటి ప్రారంభోత్సవానికి వనపర్తి డిఎస్పి అనంతరెడ్డి వనపర్తి సిఐ మహేశ్వర రావు ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. గురువారం పాన్గల్ ఎస్ఐ నాగన్న సహకారంతో కట్టించిన ఇంటికి వనపర్తి డిఎస్పి అనిత రెడ్డి సీఐ పరమేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి అనుత రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు బాలరాజుకు దాతలు సహకరించి 10 లక్షల విలువ గల ఇల్లు నిర్మించడం పట్ల దాతలకు అభినందనలు తెలిపారు భవిష్యత్తులో ఇల్లు లేని నిర్మాణం పేదలకు సేవకార్యక్రమానికి ముందుకొచ్చి సహకరించి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో ఉన్న ఎస్ఐలు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు దాతలు పాన్గల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి

పెద్దమందడి : మండల పరిధి లోని మద్దిగట్ల గ్రామంలో గురువారం జరిగిన వివహ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నట్టలి కర్రన్న కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పంతుల శివారెడ్డి నాయకులు కే.అమృత్ రెడ్డి, నత్తి చంద్రయ్య, డీలర్ నాగరాజు, నత్తి నారాయణ, సర్పంచి భర్త బస్వరాజ్, బాలకృష్ణ గౌడ్, పాలెం రవి, రామగల చంద్రయ్య తదితరులు పాల్గొనారు.

వివాహ వేడుకలలో టీపీసీసీ సభ్యులు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చంద్రకల్, ముష్టిపల్లి తదితర గ్రామాల్లో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలలో పాల్గొని వధూ వరులను టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆశీర్వదించారు. ఆయనతోపాటు కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి ఉదయ్‌యాదవ్, ముష్టిపల్లి సర్పంచ్ బత్తుల కురుమయ్య, ఉపసర్పంచ్ శివతేజ, వార్డు సభ్యుడు పరశురామ్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాగబాబు, చంద్రకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి సాయిబాబు, గ్రామ నాయకులు చిన్నమాల నరసింహ పాల్గొన్నారు.

ఆధార్ అప్డేషన్ చేసుకోండి : తహసిల్దార్

ఆత్మకూర్ : మదనాపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న ఆధార్ అప్డేషన్ కార్యక్రమంలో బాగంగా శు క్రవారం రోజు కర్వేన గ్రామంలో ఉంటుందన్నారు. ఈనెల 12న కర్వేన, 15,16న గోపన్ పేట, 17, న కొత్తపల్లి, 18 నుండి 20 వరకు దుపల్లి, 23, 24 నేల్విడి, 25న నర్సింగాపురం, 26న కొ న్నూరు పెద్దతండ, 27న ద్వారకా నగర్, 30,31 జూన్ 1 వరకు కొన్నూర్, జూన్ 2, 3, తిరుమలాయపల్లి, జూన్ 6న రామన్ పాడ్, జూన్ 7 నుండి 9 వరకు మదనపురంలో ఉంటుందని పేర్కొన్నారు.అలాగే గ్రామాల్లో వారిగా వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఈనెల 12న కర్వేన, 15,16న గోపన్ పేట, 17, న కొత్తపల్లి, 18 నుండి 20 వరకు దుపల్లి, 23,24 నేల్విడి, 25న నర్సింగాపురం, 26న కొ న్నూరు పెద్దతండ, 27న ద్వారకా నగర్, 30,31 జూన్ 1 వరకు కొన్నూర్, జూన్ 2, 3, తిరుమలాయపల్లి, జూన్ 6న రామన్ పాడ్, జూన్ 7 నుండి 9 వరకు మదనపురంలో ఉంటుందని పేర్కొన్నారు.

మినీ మహానాడును విజయవంతం చేయాలి

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ శుక్రవారం తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో పది గంటలకు జరిగే మినీ మహానాడు నియోజకవర్గ తెలుగుదేశం అధ్యక్షుడు పగడాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మినీ మహానాడును విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు మైబూస్, సత్యనారాయణలు గురువారం ప్రకటనలో తెలిపారు. కొల్లాపూర్‌లో జరిగే మినీ మహానాడుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ హాజరవుతున్నారని, మండల టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థినికి ఘన సన్మానం

నవతెలంగాణ - కల్వకుర్తి

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసిన దాసరి వైష్ణవి పరీక్ష ఫలితాలలో 10 జీపీఏ సాధించింది. దీంతో పాఠశాల అధ్యాపక బృందం గురువారం ఘనంగా సన్మానించారు. విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సదానందం రెండో కూతురు వైష్ణవి 10 జీపీఏ సాధించడం పట్ల తోటి ఉద్యోగులు సదానందంతో పాటు వైష్ణవి నీ ఘనంగా సన్మానించారు.విద్యార్థినికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు.

విద్యార్థులకు అభినందన

కందనూలు : జిల్లా కేంద్రంలో గురువారం విజేత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆహ్వానం మేరకు బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి ముఖ్య అతిథిగా పాల్గొని బైపిసి గ్రూపులో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన మూడవత్ శివాని 440 మార్కులకు గాను 428 మార్కులు సాధించగా జిల్లాకు రెండో ర్యాంకు మూడవత్ భారతి 440 మార్కులకు గాను 427 మార్కులు సాధించారు. ఈ సమావేశంలో విజేత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముద్దం శ్రీనివాస్ యాదవ్. విజయలక్ష్మి.రాములు.మోహన్. జయశ్రీ.భార్గవి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ వనపర్తి

కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న మోడీ మతతత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షాల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పోరాటం ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ కార్యకర్తలకు సూచించారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లాస్థాయి వర్క్ షాప్ గురువారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. గతం కంటే మోడీ హయాంలో పేదరికం పెరిగిందన్నారు. కార్మిక వర్గంపై ఎనలేని పని ఒత్తిడి పెరిగిందన్నారు. కార్మిక చట్టాలను మారుస్తూ లేబర్ లేబర్ కోడ్లుగా మార్చిందని, వామపక్షాలు, ప్రతిపక్షాలు రైతులు కార్మికులు ప్రతిఘటించడంతో కొంత వెనక్కి తగ్గిందన్నారు. కార్మికులు కర్షకులు రైతులు అందరిపై జిఎస్టి పేరుతో ఆర్థిక భారాలు మోపిందన్నారు. అందరితో ఆగకుండా ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను వ్యక్తుల చేతుల్లోకి మారుస్తానన్నారు. అధికారం కోసం దేశంలో లౌకిక శక్తులుగా ఉన్న ప్రజలను విడదీస్తూ కులం మతం వంటి పేర్లతో ఘర్షణలకు పాల్పడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. అందరితో ఆగక అధికారం కోసం తన ఉనికిని చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను కూల దోస్తోందన్నారు. ఇలాంటి చర్యల వల్ల రాజ్యాంగ హక్కులను దేశ పౌర స్వేచ్ఛను తుంగలో తొక్కుతోందన్నారు. మతోన్మాద చర్యలతో మనువాదాన్ని అమలు చేయాలని చూస్తోందని ఘాటుగా విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని, కేంద్రం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతిఘటించేందుకు వామపక్షాలతో పాటు లౌకిక శక్తులన్నీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, పార్టీ నాయకులు డీ కుర్మయ్య గోపి మేకల ఆంజనేయులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

' జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి '

వనపర్తి : పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను 2019 ఏప్రిల్ నుంచి పని చేస్తున్నారని, నోటిఫికేషన్ ప్రకారం ప్రొబిషన్ కాలం ఏప్రిల్ 2022 కే పూర్తి అవుతుందన్నారు. అయినా మరో సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జీవో తీసుకొచ్చిందన్నారు. ఆ గడువు కూడా 2023 ఏప్రిల్ 11 తో ముగిసిందని తెలిపారు. తెలంగాణలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉండకూడదని నాలుగేళ్ల ప్రొవిషన్ గడువు పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయడం లేదని, ఇది ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత 13 రోజులుగా సమ్మె చేస్తున్నారని



ప్రభుత్వం ముందుగా వ్యవహరిస్తూ నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుంచి తీసేస్తామని బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. సమ్మె కార్మికుల యొక్క జన్మ హక్కు అని బాలగంగాధర్ తిలక్ అన్న మాటలను గుర్తు గుర్తు చేశారు. కాబట్టి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు భయపడకుండా రెగ్యులరైజ్ చేసేదాకా పోరాడాలని వారి పోరాటానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు.

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలుపుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు గత 14 రోజుల నుంచి తమరి ని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వము గతంలో వాగ్దానం చేసిన ప్రకారంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేదంటే జెపిఎస్ వారి శాంతియుత సమ్మెకు మద్దతుగా వారి ఆందోళన పోరాటాలకు ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి రాజు, మధుగం వెంకటస్వామి, సీనియర్ మేట్ల జిల్లా సంఘం అధ్యక్షులు రామ్ చందర్, జిల్లా సహాయ కార్యదర్శి రాణి, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగించుకోండి

నవతెలంగాణ- వీపనగండ్ల

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని డాక్టర్ వంశీకృష్ణ సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 16వ తేదీ వరకు కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగుతుందని గ్రామంలో ప్రజలందరూ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు 18 సంవత్సరాల పైబడిన వారందరూ పరీక్ష చేసుకోవాలని అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలతో పాటు ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ , గ్రామ, బి ఆర్ ఎస్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, కోటిరెడ్డి ,వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు

సీఎం కప్ నిర్వహణపై సమావేశం .,

నవ తెలంగాణ -ఆత్మకూరు

మదనాపురం మండల కేంద్రంలో ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో జరిగే ఆటల పోటీల గురించి స్థానిక ఎంపీడీవో నాగేంద్ర గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడలలో పాల్గొనా లని ఉత్సవాహం ఉన్నవారు తమ పేర్లను ఎంపీడీవో ఆఫీసులో ఇవ్వగలరని పేర్కొన్నారు.

నేడు ప్రజా ప్రతినిధులకు సమావేశం.

సీఎం కప్ కార్యక్రమాలకు గురించి సర్పంచులకు, ఎంపిటిసిలకు స్థానిక ప్రజాప్రతినిధులకు, యువజన సంఘాలకు నేడు ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ఎంపిడిఓ ఆఫీసులో సమావేశ మందిరం నందు సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమానికి అందరూ ప్రజాప్రతినిధులు,యువజన సంఘం సభ్యులు హాజరుకావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎం.ఈ.ఓ. అధికారులు పాల్గొన్నారు.

పిడుగు పడి ఆవు మృత్యువాత

నవతెలంగాణ -వంగూరు

మండలంలోని నిజాంబాద్ గ్రామంలో తెల్లవారుజామున గురువారం పిడుగు పడి ఆవు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. నిజాంబాద్ గ్రామానికి చెందిన ఈడ మోని శ్రీనివాసులు అనే రైతు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తమ వ్యవసాయం పొలం వద్ద పిడుగు పడి రూ. 80 వేల విలువ చేసే ఆవు మృతి చెందింది. పాడి ఆవు మృతి చెందడంతో రైతు వెం కటయ్య కన్నీటి పర్యటమయ్యారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు.

15 నుంచి మండల స్థాయి క్రీడలు

వనపర్తి : జిల్లా కలెక్టర్ల ఆదేశం మేరకు ఈనెల 15వ తారీఖు నుంచి 17 వరకు వివిధ రకాల క్రీడలను ముఖ్యమంత్రి కప్-2023 మండల స్థాయి ఆటల పోటీలను వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15 నుంచి 36 సంవత్సరాల వయసు గల క్రీడాకారులు పోటీలో పాల్గొనడానికి దరఖాస్తులు చేసుకోవాలని క్రీడాకారులంతా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 14వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. అథ్లెటిక్స్ లో స్త్రీ పురుషులకు 100 మీటర్లు 400 మీటర్లు, స్త్రీ, పురుషులకు వేర్వేరుగా కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారన్నారు. .అలాగే జిల్లా స్థాయి పోటీలను 22 నుంచి 24 లోపు జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వయసు ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన జట్లను ఈనెల 28 నుంచి 31 వరకు హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రమాద బీమాతో కుటుంబాలకు అండ

నవ తెలంగాణ- కొత్తకోట

కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉందని ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు బీమా అండగా నిలిచి కొండంత ధైర్యాన్ని ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును నేరుగా ఇంటికి వెళ్లి కార్యకర్త కుటుంబానికి



దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తకోట పట్టణంలోని 9 వార్డు కి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి బాలయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. చనిపోయిన కార్యకర్తకు పార్టీ తరపున 2లక్షలు వచ్చాయని తెలిపారు. కుటుంబం రోడ్ న పడకుండా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తల తరపున బీమా చెల్లించి అదుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణమాఫీ హామీని అమలు చేయాలి : సీపీఐ(ఎం)



కొల్లాపూర్ : రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ హామీని తక్షణమే అమలు చేయాలి తడిసిన ధాన్యాన్నిమద్దతు ధరతో కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శిశివ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎం భాస్కర్‌నాయక్, ఎం తారాసింగ్, జల్లాపురం సురేందర్, ఏ రామకృష్ణ, కిరణ్ కుమార్, ఎస్ అనిల్ పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేయాలి : కలెక్టర్

కందనూలు : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రధాన భూమిక ఉన్నందున సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువు పుట్టిన రోజు నుంచి వెయ్యిరోజుల పాటు శిశువు ఆరోగ్యానికి సంబంధించి చాలా కీలకమైన దశ అని, రోజు రోజుకు శిశువు ఆరోగ్య, మానసిక అభివృద్ధిపై శ్రద్ధ పెట్టి తల్లులకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, సఖీ అధికారిణి సునీత, డీసీపీవో నిరంజన్, సీడీపీవో లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నవ తెలంగాణ- కందనూలు

బుధవారం విడుదల చేసిన టెన్త్ ఫలితాలలో 10/10 అత్యున్నత 9 జీపీఎ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను గురువారం కలెక్టర్‌లో కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అభినందించారు. కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయ చాంబర్‌లో జిల్లాలోని బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలలో చదువుకొని పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించిన టాపర్లను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో ఉన్న మూడు మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో అద్భుతమైన ఇంటర్ ఫలితాలు వచ్చాయని, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట్ తెలంగాణ మైనారిటీ



గురుకుల బాలికలు, బాలురు జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అధికారులు వివరించారు.

అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో పదవ తరగతిలో బల్మూర్ వసతి గృహం వసంత 9.7 జీపిఏ, ఉప్పునుంతల ఎం గణేష్ 9.5 జీపిఏ, కొల్లాపూర్ సి వామన్ 9.5 జీపిఏ, బల్మూర్ సింధు శ్రీ 9.2 జీపీఏ పదరా ఏం బాబు 9.0 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థులను, వందశాతం సాధించిన బీసీ వసతి గృహాల వార్డెన్లను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో అన్ని పరీక్షల్లో రాణించాలని ఉన్నత స్థానంలో ఉంటూ జిల్లాకు గురుకులాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా కృషి చేసిన ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు వార్డెన్లను కలెక్టర్ అభినందించారు.

పరీక్షల్లో తప్పిన విద్యార్థులను కూడా సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని బి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, ఆయా సంక్షేమ శాఖల గురుకులాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తత అవసరం



నవతెలంగాణ- తెలకపల్లి

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అప్రమత్తత అవసరమని పోలీస్ కానిస్టేబుల్ ఆంజనేయులు, దశరథం, పరశురాం, ఆనంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ పాఠశాలలో శృతిలయ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్సనల్ లోన్స్ ఇస్తామని ఆన్లైన్‌లో వచ్చే మెసేజ్ లకు ఎవరూ ప్రలోభ పడొద్దని వివిధ రకాల గిఫ్టులు వచ్చాయని మెసేజ్, ఓటీపీ చెప్పండని అడిగినప్పుడు ఎవరూ ఓటీపీ చెప్పొద్దని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆన్లైన్‌లో డబ్బులు వేయాని అడిగితే ఎవరూ ఆకర్షణకు గురికావొద్దని అన్నారు. అదేవిధంగా వేసవిలో విద్యార్థులు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు ఆంజనేయులు, పరుశురాములు, దశరథం, నిర్వాహకులు సుల్తాన్, భాగ్యశ్రీ, వేసవి శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి



నవతెలంగాణ- వెల్దండ

మహిళలు ప్రభుత్వాలు ఐకేపీ ద్వారా అందజేస్తున్న ప్రోత్సాహక రుణాలతో స్వయం సమృద్ధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఐకేపీ జిల్లా ఫామ్ డీపీఎం సుధాకర్, మర్రిగుంత తండా సర్పంచ్ శ్రీనునాయక్ అన్నారు. మండలంలోని మర్రిగుంత తాండ, పంచాయతీ పరిధిలోని నేమలికుంటతాండలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్ కింద తండాకు చెందిన వర్త్యవత్ శాంతి గోపాల్‌కు కెనరా బ్యాంక్ పెద్దాపూర్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో రూ. 2.30 లక్షలతో ఏర్పాటు చేసిన పిండి, మిర్చి గిర్నిలను గ్రామ సర్పంచ్ శ్రీనునాయక్‌తో కలిసి డీపీఎం సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంఘాలలో సభ్యులుగా ఉంటూ ప్రభుత్వ సహకారంతో ఆర్థిక స్వలంబన కోసం అవసరమైన చిన్న చిన్న వ్యాపారాలు మహిళలు చేసుకోవాలని వారు సూచించారు. ఈ స్కీన్ ద్వారా మహిళలకు 30శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాములు, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

కేవీకే పాలెంలో పెరటి కోళ్ల పంపిణీ

నవ తెలంగాణ- బిజినేపల్లి



మండలంలో కృషివిజ్ఞాన కేంద్రం పాలెంలో గిరిజన ఉప పథకంలో భా గంగా మండలం లోని ఎర్రగుంట తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులకు గురువారం పెరటి కోళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి ప్రభాకర్ రెడ్డి కేవీకే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పాలెం మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయంతోపాటు ఇతర అదనపు ఆదాయం వచ్చి ఆర్థిక పరిస్థితులు మె రుగు పరచుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా పెద్ద మొత్తంలో కోళ్ల పెంప కం స్థాపిస్తే మంచి వ్యాపారస్తులుగా మారవచ్చని అన్నారు. ప్రస్తుత పరిస్థి తుల లో నాటుకోళ్ల మంచి ఆదరణ ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే పాలెం శాస్త్రవేత్తలు, ఉత్తమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

అందత్వ రహిత సమాజమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. మండల పరిధిలోని జిల్లెల్లలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వ హించడమే కాకుండా అద్దాలు మందులు పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎంపీటీసీ శోభ శేఖర్‌రెడ్డి, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక కాంగ్రెస్ దే..

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చల్లా మధుసూదన్ రెడ్డి..

వెల్దండ: కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చల్లా మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పేదల పార్టీ అని, అన్నివర్గాల అభివృద్ధికోసం కృషి చేస్తుందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికలలో ప్రజలు మార్పు కోరుకోవడం స్పష్టంగా కనిపించిందని, అలాగే తవరలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపడి ఆవు మృత్యువాత

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో తెల్లవారుజామున గురువారం పిడుగు పడి ఆవు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రాచూర్ గ్రామానికి చెందిన చెట్ల అలివేల వెంకటయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తమ వ్యవసాయం పొలం వద్ద పిడుగు పడి రూ. 50 వేల విలువ చేసే ఆవు మృతి చెందింది. పాడి ఆవు మృతి చెందడంతో రైతు వెంకటయ్య కన్నీటి పర్యటమయ్యారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు.

కోడేరు : మండల కేంద్రంలోని వార్డు నెంబర్ సురేష్ ఇంటిపై స్వల్ప పిడుగు పాటు చోటుచేసుకుంది. గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి ఇంటిపై దిమ్మె స్వల్ప పిడుగుపాటుకు గురై ఇటుక పెల్లలు రాలిపడ్డాయి. ఆరు బయట ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని వారు ఊపిరి పీల్చుకున్నారు.

హజ్ యాత్ర పవిత్రమైనది

- మౌలానా మహమ్మద్ తస్లీం అన్సారి

నవతెలంగాణ -కందనూలు

హజ్ యాత్ర పవిత్రమైనదని ఇస్లాం చూపిన మార్గంలో హజ్ యాత్రలో నిష్టగా నియమాలు పాటించి అల్లా కృపకు పాత్రులు కావాలని మహబూబ్ నగర్ జిల్లా కౌరం పేట మదర్సా అధ్యక్షుడు మౌలానా తస్లీం అన్సారి అన్నారు. గురువా రం జిల్లా కేంద్రంలోని రూబీగార్డెన్‌లో హజ్ యాత్రికులకు శిక్షణ శిబిరాన్ని ఏర్పా టు చేశారు. జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మౌలానా తస్లీం అన్సారీ హజ్ యాత్ర నియమ నిబంధనలు, హజ్ యాత్రలో పాటించాల్సిన పద్ధతులను వివరించా రు. హజ్ యాత్ర అవకాశం దొరక డం ఎంతో అదృష్టమని ఆ అదృష్టాన్ని ఇస్లాం చూపిన మార్గంలో పూర్తిచేస్తే అల్లా కృపకు పాత్రులవు తారన్నారు. జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ హజ్ ఉమ్రాకు సంబంధించిన అంశాలను వివరించారు. ముస్లింలు మొహమ్మద్ సాదిక్ పాషా, జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు జైనులఆబిదీన్, హజ్ సొసైటీ బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, ఆఫీస్ మొహమ్మద్ మహబూబ్ అలీ, మహ మ్మద్ శంషేర్ ఖాన్, సయ్యద్ అజీముద్దీన్, అబ్దుల్ శుకుర్,షేక్ మౌలాపీరా, మోబిన్ ఖాన్, తహీరుద్దిన్ ఏజాజ్ అహ్మద్, ప్రచార కార్యదర్శి షేక్ నూరుల్ హఖ్, హజ్ పాల్గొన్నారు.

వివాహోవేడుకల్లో ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్

కోడేరు: మండలంలోని జనుంపల్లి గ్రామానికి చెందిన సుగురి బిచ్చయ్య ఆహ్వానం మేరకు వారి కుమార్తె ప్రవళిక, సురేష్ వివాహ మహోత్సవ వేడుకకు ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్‌యాదవ్ హాజరై ప్రవళికను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, కండక్టర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

- కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- తెలకపల్లి

చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి విద్యలో ముందుకు సాగాలని సీఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్‌జీరెడ్డి సహకార జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన లావణ్య, శ్వేత, ప్రవీణ్, శివకుమార్, నందిని విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు గత 35సంవత్సరాలుగా సీఎల్ఆర్ విద్యా సంస్థ నైపుణ్య ఉన్నత విద్యను అందిస్తుందని అన్నారు. ఎటువంటి లావాపేక్ష లేకుండా మారుమూల ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన విద్య అందిం చడమే సీఎల్ ఆర్ విద్యాసంస్థ లక్ష్యమని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ ఎం ప్రకాష్‌రెడ్డి, ఎస్ సందీప్‌కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్రూం ఇవ్వాలని ధర్నా

- కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్తత..!!
- కలెక్టర్ వాహనాన్ని అడ్డుకున్న కాలనీవాసులు..



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కలెక్టరేట్ ఎదుట డబుల్ బెడ్ రూమ్ బాధితులు చేపట్టిన ధర్నా ఉధృతంగా మారింది. బాధితులు కలెక్టర్ వాహనాన్ని అడ్డుకోనడంతో పరిస్థితి అదుపు తప్పింది. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీవాసులు డబుల్ బెడ్రూం పంపిణీ సక్రమంగా చేయకపోవడాన్ని నిరసిస్తూ జిల్లా కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ఎదుట బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ కలెక్టరేట్ నుంచి తన వాహనంలో బయటకు వెళ్లేందుకు వచ్చారు. అప్పటికే అక్కడ ఆందోళన చేస్తున్న లబ్దదారులు కలెక్టర్ వాహనాన్ని అడ్డుకొని వాహనం నుంచి కిందికి దిగనివ్వకుండా అడ్డుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని నినాదాలు చేశారు. కలెక్టర్ నచ్చచెప్పిన వినిపించుకోకుండా మొండి వైఖరితో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సహనం కోల్పోయిన కలెక్టర్ తక్షణమే ఆందోళనకారులపై కేసులునమోదు చేయాలని వీరిని అక్కడి నుంచి చదరగొట్టాలని ఆదేశించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకొని కలెక్టర్‌ని ఛాంబర్‌కు పంపించారు. కలెక్టర్ ప్రజావాణి హాల్లోకి వచ్చి తమ సమస్యలను చెప్పుకోవాలని అన్నారు. అనర్హుల పేర్లు వివరాలను పేపర్‌పై రాసి ఇవ్వాలని చెప్పి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో పేర్లు రాసి ఇచ్చే క్రమంలో జ్యోతి అనే మహిళ వీడియో తీస్తుందన్న అనుమానంతో కార్యాలయం సూపర్డెంట్ మహిళా చేతి పట్టుకొని బలంగా ఒడిలిప్పడంతో మహిళా గాజులు విరిగి రక్తస్రావం జరిగింది. దీంతో మహిళలు కోపంతో అధికారిపై ఊగిపోయారు. దీంతో కలెక్టర్ కార్యాలయం ఎదుట టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది.

జిల్లా జైలు ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- కందనూలు:



జిల్లా కేంద్రంలోని జైలును గురువారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీల కోసం జైలులో కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. వంటశాలను సందర్శించి ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని గురించి, వండుతున్న ఆహార పదార్థాలు, కూరగాయలను పరిశీలించి, సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి ఖైదీలతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. తర్వాత ఖైదీల కోసం 'జైలు న్యాయ విజ్ఞాన సదస్సు' కార్యక్రామన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలకు ఉన్న హక్కుల గురించి మాట్లాడారు. ఫ్రీ లీగల్ ఎయిడ్, ఫోక్సో యా క్టు, లీగల్ సర్వీసెస్ యాక్టుల గురించి తెలుపుతూ ప్లీ బార్గెనింగ్' గురించి ఖైదీలకు వివరించారు. ఆమెతోపాటు సబ్ జైలు జైలర్ నాగరాజ్, కోర్టు సిబ్బంది జైలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఐకేపీ, వీవోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో వీవోఏల నిరవధిక సమ్మె గురువారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల వీవోఏల అధ్యక్షుడు గండు వెంకటయ్య మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వీవోఏలు 25రోజులుగా నిరవ ధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కానీ, ఎమ్మెల్యేలకు గాని, మంత్రులకు గాని, అధికారులకు గాని చీమకుట్టినట్టుగా లేదని, తాము గొంతమ్మ కోరికలు కోర డం లేదని పనికి తగ్గిన వేతనం, ఉద్యోగ భద్రత, ఐడీ కార్డులు తదితర సమ స్యలను పరిష్కరించాలని కోరుతున్నామని వెంటనే ప్రభుత్వం స్పందించి తమ సమస్యల పరిస్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల వీవోఏల అధ్యక్షుడు గండు వెంకటయ్య, జగన్మోహన్, గోపాల్, కురుమయ్య, ప్రవీణ్‌కుమార్, రమేష్, సురేఖ, రజిని, కాశన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్

నవతెలంగాణ -కందనూలు



జూనియర్ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవో విడుదల చేయడంతో పాటు గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రొహిబిషన్ పీరియడ్ అయిపోయినప్పటికీ రెగ్యూ లరైజ్ చేయకుండా వేధిస్తున్నారని వారిని విభజించి జూనియర్ పంచాయతీ సెక్రటరీలు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రటరీలు అని చీలిక తెచ్చి సమస్యను పక్క దారి పట్టిస్తున్నారని అన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, 317 జీవో వల్ల నష్టపోయిన వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయడం కానీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న టువంటి సౌకర్యాలు ఏ ఒక్కటి కల్పించకపోవడం వీరితో వెట్టి చాకిరి చేస్తున్నారని ఇది హేయమైన చర్య అని అన్నారు. మహిళా కార్య దర్శిలకు ప్రసూతి సెలవులు 180 ఉండాల్సిన సెలవులను 120 కి కుదించారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల పక్షాన సీఐటీయూ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు కో-శాధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్

నవతెలంగాణ -కందనూలు

ధరణిలో వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణి పెండింగ్ ఫిర్యాదులపై ఆర్డీవోలు, తాసిల్దారులు రెవెన్యూ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీలింగ్, ఇనాం, అసైన్డ్, వివిధ పట్టాలలో జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో పెండింగ్‌లో 5137 ఉన్నవి, వాటి పరిష్కారం ఎలా అనే విషయాలపై అధికారులతో ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధరణిలో పేరు, భూమి స్వభావం, భూమి వర్గీకరణ, భూమిరకం, పరిధి దిద్దు బాటు, మిస్సింగ్ సర్వే, సబ్ డివిజన్ నెంబర్, నేషనల్ ఖాతా నుంచి పట్టాకు భూమి బదిలీ వంటివి మార్చుకోవడానికి ధరణిలో నమోదు చేసుకున్న ఫిర్యాదులను తాసిల్దార్లు వెంటనే పరిష్కరించి, కలెక్టర్ లాగిన్‌కు చేరవేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ డివిజన్లో 2060, కొల్లాపూర్ డివిజన్లో 1379, కల్వకుర్తి డివి జన్లో 1276, అచ్చంపేట్ డివిజన్లో 422 మీసేవలో పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు తొందరగా పరిష్కరించాలని చెప్పారు. ఆర్డీవోలు తమ మండలాల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయాలను సందర్శించి ధరణి సమస్యల పరిష్కారానికి వేగవంతంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, సూపరిం టెండెంట్ బాల్రాజ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

నవతెలంగాణ- అచ్చంపేట



పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువు తున్న జూబ్లీ నగర్ కాలనికి చెందిన ఎండీ మహీన్ పదోతరగతి పరీక్ష ఫలితా ల్లో 9.7 మార్కులు సాధించింది. గురువారం మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, వార్డ్ కౌ న్సిలర్ గౌరీశంకర్ సన్మానించారు. సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి 9.7 మార్కులు సాధించడం గొప్ప విషయమని విద్యార్థిని అభినందించారు. చదు వుకు పేదరికం అడ్డు కాకూడదని, ప్రణా ళికంగా విద్యార్థిని, విద్యార్థులు చదువుకొని పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. చదువు అనే ఆయుధంతో కుటుంబాన్ని, వ్యక్తి గత జీవితాన్ని, తనరాత మార్చుకోవచ్చు అన్నారు. భవి ష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని, పలువురికి ఆదర్శంగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా, మహేష్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో పనిచేయాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు



జిల్లాలో మహిళల అక్షరాస్యత శాతం పెంచేందుకు ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురు వారం జిల్లాలో మహిళా అక్షరాస్యత పెంచేందుకు 50 వేలమంది మహి ళలను గుర్తించి అక్షరాభ్యాసం కొనసాగుతున్న సందర్భంగా మధ్యాహ్నం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వయోజన విద్య సంచాలకులు ఉషా రాణి కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని, మహిళా అక్షరాస్యత పెంచేందుకు ఇది సరైన సమయంగా గుర్తించామన్నారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున పిల్లలు వారి ఇంట్లో ఉన్న మహిళలకు అక్షరాలు నేర్పించే విధం గా ప్రణాళికలు చేసుకోవడం జరిగిందన్నారు. అందుకు అవసరమైన పుస్తకాలు, వర్క్‌షీట్, మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు. 35 నుంచి 50సంవత్సరాల వయస్సు కలిగిన మహిళా సమాఖ్య, ఉపాధిహామీ మహిళలు గుర్తించి అక్షరాలు నేర్పిం చడం, చదవడం, రాయడం, నేర్పించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ, మహిళా సమాఖ్యలో చదువుకున్న మహిళలను సైతం వారి గ్రూపులో తోటి సభ్యులకు అక్షరాభ్యాసం చేయించే విధంగా చర్యలు తీసుకోను న్నట్టు తెలిపారు. 90రోజుల శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వయోజన విద్యడైరెక్టర్ ఉషారాణి, ఉపసంచాలకులు నాగలక్ష్మి, డీడీ వీరభద్రరావు, జిల్లా వయోజన విద్య అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పీడీడీ ఆర్‌డీవో నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

విష్ణుమూర్తి ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామ సీపీఎం సీనియర్ నాయకులు విష్ణుమూర్తి ఆషాయాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం విష్ణుమూర్తి స్థూపాన్ని గడ్డంపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణుమూర్తి గడ్డంపల్లిలో పేదలకు భూ పంపిణీ పోరాటంలో పాల్గొన్నారని నిరంతరం పేదల కోసం జరిగే పోరాటంలో ముందుండి పోరాడాడని అన్నారు. కడవరకు ఎర్రజెండా వదలకుండా వివిధ పార్టీలు అనేక ప్రలోభాలు చేసిన ఎర్రజెండాతో కడవరకు కొనసాగాడని అన్నారు. ఆయన ఆశయ సాధనలో సీపీఎం ముందుంటుందని ప్రజా సమస్యలపై పోరాడినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళిని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లక్ష్మణ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుల అశోక్, సీనియర్ నాయకులు విజయ్‌గౌడ్, మల్లయ్య, బిచ్చన్న, జగదీశ్వర్, నిరంజన్, మాజీ సర్పంచ్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



నవతెలంగాణ- కల్వకుర్తి

ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీపై వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. 2018 ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. రెండోసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ రైతు రుణమాఫీ చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాది రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పు కునే పాలకులు రైతులకు ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే లక్ష రూపాయల రుణమాఫీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో డబుల్‌బెడ్రూం ఇండ్ల కేటాయింపులు అవకతవకలు జరిగాయని ఈ అంశంపై సమగ్రమైన విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజమైన లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు వర్తింప చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, ఆంజనేయులు, చెన్నయ్య లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెబ్ పోర్టల్ ప్రారంభం

నవతెలంగాణ -కందనూలు

తెలంగాణ వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ సూచన మేరకు ఆర్డీవో మేయింటెనెన్సు ట్రిబ్యునల్ చైర్‌పర్సన్) వయో వృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. నిరాదరణకు గురైన తల్లిదండ్రులు లేదా వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చూసుకొని పిల్లలపై ఆన్లైన్‌లో సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ కేసెస్ మోనిటరింగ్ సిస్టం వెబ్ పోర్టల్ tsseniorcitizens.cgg.gov.inలో ఫిర్యాదు చేయగలరని చెప్పారు. వయోవృద్ధులు మొబైల్ ఫోన్ ద్వారా గాని ఆన్లైన్ కేంద్రాల ద్వారా గాని ఈ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని తెలిపారు. ఈ వెబ్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులు ఈ మోడలింగ్ సిస్టం ద్వారా దీని ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ముసాయిదా, ఫీల్డ్ ఆఫీసర్ పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేద్దాం..

నవ తెలంగాణ- వెల్దండ



ఈ నెల 15న హైదరాబాదు లోని మల్లాపూర్‌లో జరిగే విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ సభను విజయ వంతం చేద్దామని విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు దన్నోజు నరేష్ చారి అన్నారు. మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు అన్నదానం కృష్ణయ్య చారి నివాసంలో నిర్వ హించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు దన్నోజు నరేష్ చారి హాజరై మాట్లా డుతూ.. ఈనెల 15వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు వీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్ మల్లాపూర్‌లో జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున విశ్వక ర్మలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సంప్రదాయకా హస్త కళలు నమ్ము కొని దశాబ్దాలుగా భారతదేశనికి గుర్తింపు తెచ్చిన విశ్వకర్మల సంక్షేమమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ పార్లమెంటులో పీఎం వికాస్(ప్రధాన మంత్రి) విరాసత్‌క సంవర్తన్ పేరుతో స్వహస్తాలతో సంప్రదాయబద్ధంగా పనిచేసే విశ్వకర్మలు అందరికీ తొ లిసారి సహాయ ప్యాకేజీని ప్రకటించడం అలా సంతోషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు పాండురంగచారి, రామాచారి జంగాచారి చెన్నయ్య చారి, సత్యనారాయణచారి, విశ్వరూపచారి, కృష్ణమా చారి, ప్రసాద్‌చారి రాజేంద్రచారి, శివ చారి తదితరులు ఉన్నారు.

ఉన్నతాధికారులపై దాడి - నిందితులపై కేసునమోదు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



విధి నిర్వహణలో ఉన్న ఉన్నతాధికారులైనా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, ఆర్డీవో పాండునాయక్, తాసిల్దార్ కృష్ణయ్యల విధులకు ఆటంకం కలిగిం చడ మే కాకుండా అడ్డుకొని దాడికి పాల్పడిన ఘటనలో నిందితులపై కేసు నమోదు చేసినట్లు సిద్దాపూర్ ఎస్సై పి. గురుస్వామి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్నెవారిపల్లిలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, ఆర్డీవో పాండునాయక్, తాసిల్దార్ జే. కృష్ణయ్య ఇతర అధికారులు సందర్శించి వస్తున్న క్రమంలో కేశ్యతాండ వాసులైన రామావత్ దేవి, సభావత్ చాంది, మార్లపాడు తాండాకు చెందిన సభావత్ వసురాం, సభావత్ సాయిరాం, రామావత్ భీచ్యా, సభావత్ తావుర్యా, మూడావత్ రమేశ్, సభావత్ సరోజా దారికి అడ్డంగా రాళ్లు, ముళ్ల కంపలు, అడ్డంగా పెట్టి వాహనాలు అటాకాయించి రాళ్లతో దాడి చేయడమే కాకుండా బూతు మాటలతో తిట్టుచూ అధికారులను భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. ఘటనపై ఐనోల్ గ్రామ వీఆరోప పి. హన్మంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తు లపై క్రైం నెంబర్ 21/2023, సెక్షన్ 341, 353, 504 రెడ్‌విత్ 34 ఐపీసీ సెక్షన్ల మేరకు కేసునమోదు చేసి నిందితులను త్వరలోనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై గురుస్వామి తెలిపారు.

కోటకొండను మండలంగా ప్రకటించాలి

• ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం.అన్వేష్‌చారి



నారాయణపేట టౌన్ : అన్ని అర్హతలు ఉన్నా కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. అన్వేష్ చారి డిమాండ్ చేశారు. కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కోటకొండను మండలంగా ఎందుకు ప్రకటించలేదో స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చెప్పాలన్నారు. కోటకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుర్వేద వైద్యశాల, పశు వైద్యశాల, అటవీశాఖ రేంజ్ కార్యాలయం, ఎస్బీఐ బ్యాంకు తదితర మండల స్థాయి కార్యాలయాలు ఉన్నాయని అన్నారు. మరి తాహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ మంజూరు చేయడంలో ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించకపోవడం ఎమ్మెల్యే వివక్షత చూయిస్తున్నారని అన్నారు. పాలకులు ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కారం చేయడంలో ముందుండాలని హితవుపలికారు. మండలాల పునర్విభజన సమయంలో కోటకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడకపోతే ఈ ప్రాంతం అభివృద్ధిలో భాగస్వామ్యం కాకపోవడమేనన్నారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ జిల్లా కార్యదర్శి బీ. రాము, కే శ్రీనివాస్ మాట్లాడుతూ కోటకొండ గ్రామాన్ని మండలం చేస్తే కోటకొండ గ్రామంతో పాటు చుట్టూ ఉన్న పదిహేను గ్రామాలకు అభివృద్ధి చెందె అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలుపకపోతే ప్రజలు నిలదీయక తప్పదని హెచ్చరించారు. పార్టీలు ఏవైనా ప్రజల అవసరాలు తీర్చేందుకు పనిచేయాలని అన్నారు. లేనిచో వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం, కోటకొండ మండల సాధన సమితి కో కన్వీనర్ కాశీనాథ్, బీ.యాదగిరి, దస్తప్ప, ఎం. బాలప్ప, సాక ప్రవీణ్, చెన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



మల్దకల్ : మండలంలోని నీలిపల్లి, మల్దకల్, కుర్తి రావులచెరువులలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్ డీ ఓ ఉమాదేవి పరిశీలించారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో డీఆర్ డీ ఓ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలకు కూలి డబ్బులు సకాలంలో అందుతున్నాయా.. అత్యధికంగా వేతనం రావాలంటే ఏ విధంగా పని చేయాలి.. సాంకేతిక సహాయకులు ఏ విధంగా కొలతలు ఇవ్వాలనే వాటిపై అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ఉదయమే ఉపాధి హామీ పనికి వచ్చి మధ్యాహ్నం తర్వాత మీ మీ సొంత వ్యవసాయ పనులు చేసుకోవాలని కూలీలకు సూచించారు. అదేవిధంగా కుర్తిరావల్ చెరువు గ్రామంలో పనులను పరిశీలించి అక్కడున్న మేటి , క్షేత్ర సహాయకునుపై మస్టర్ హాజరు విషయంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో స్వామి, ఈసీ నాగరాజు, టీ ఏ లు అనూష , ప్రమీల ఎఫ్ఏలు తిరుపతి, కిరణ్ కుమార్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్






నారాయణపేట టౌన్/ఉండవెల్లి : ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులను కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం అభినందించారు. జిల్లా స్థాయిలో మార్కులు సాధించిన ఆసిఫ్, రెహమాన్, సాయికుమార్ ,మణికంఠ ,షరీఫ్‌లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వందశాతం ఉత్తీర్ణత సాధించడం పై బీఎండబ్ల్యూఓ గోవిందరాజన్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, కళాశాల బృందాన్ని , ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే ఉండవెల్లి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణతలు 10/10 జీపీ వచ్చిన విద్యార్థిని సౌమ్య 9.7 జీపీ, జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థులను జోగులంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అభినందించారు.గురువారం జిల్లా కేంద్రంలో అధికారులతో పాటు విద్యార్థులు కలిశారు. ప్రభుత్వ పాఠశాలలోనూ అత్యధిక మార్కులు వచ్చినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్ , పదో తరగతి పరీక్షల అధికారి శ్రీనివాసులు , మండల విద్యాధికారి శివప్రసాద్‌ను అభినందించారు.

వివాహ వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్‌కుమార్

ధరూర్ : ధరూర్, ఈర్లబండ, చింతలకుంట, గొర్లఖాన్ దొడ్డి, నాగర్ దొడ్డి, నేతొనీ పల్లె, ఒబులోని పల్లె గ్రామాల్లో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు శ్రీనివాస్ యాదవ్,ప్రేమ్ రాజ్, గోపాల్, లక్ష్మన్న, వెంకట్ రాములు, కృష్ణ, అంజి, నేతన్న, భూపతి నాయుడు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించాలి



నారాయణపేట టౌన్ : జూన్ 11న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాయంక్ మిట్టల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీ హాల్‌లో సంబంధిత అధికారులతో పరీక్ష కేంద్రాల కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్1 పరీక్షలను ప్రశాంతంగా పారద ర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో నీరు, విద్యుత్, సీసీ కెమెరాలు , మరుగు దొడ్లు, మెడికల్ సిబ్బంది తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో 7 పరీక్ష కేంద్రాలలో 2,132 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అవసరమైన వాహనాలను సమకూర్చాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు కేటాయించిన అభ్యర్థులకు సిట్టింగ్ ఏర్పాట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధన మేరకు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచంద్రనాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నర్సింగరావు, సెంటర్ల కో ఆర్డినేటర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి మూలం విద్యుత్తే : మంత్రి



ధరూర్ : తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందడానికి మూలకారణం విద్యుత్ సౌకర్యమేనని, విద్యుత్ సరఫరా అందించడంపై తెలంగాణ రాష్ట్రం వెనక్కి తగ్గబోదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని నదీ అగ్రహారం రోడ్డు ొగల విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన సర్కల్ ఎస్ఈ భవన సముదాయాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత , కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , డాక్టర్ అబ్రహం , ఢిల్లీ ప్రతినిధి మందా జగన్నాథంతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ స భలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 16 వేల పైబడి మెగా వాట్ల విద్యుత్ తయారవుతున్నదని తెలిపారు. దేశంలో విద్యుత్ వినియోగంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. తొమ్మిదేళ్లలో విద్యుత్ అవస రాలకు 32 వేల కోట్లు ఖర్చు చేసి సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సమకూ ర్చుకున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ కారణంగా ప్రభుత్వం రూ .10,500 కోట్లు సబ్సిడీని భరిస్తుందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథం మాట్లాడుతూ గతంలో విద్యుత్ సమస్యలు అనేకంగా ఉండేవని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ సమస్యలు తీరా యన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో గద్వాల జిల్లాలోని రూ .39 కోట్లతో విద్యుత్‌కు సంబంధించిన ప నులు జరిగాయన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అందు బాటులో ఉండి రైతులకు సేవలు అందిం చాలని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నడి గడ్డలో నీటి లభ్యతను బట్టి విద్యుత్‌కు డిమాండ్ పెరిగి ందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి నియోజక వర్గంలో అభివృద్ధి మరింత పెరుగుతున్నదని అన్నారు. అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ అలంపూర్ నియోజక వర్గంలోని సబ్‌స్టేషన్‌లో పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే సిబ్బంది లైన్మెన్లను నియమించాలని, గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఎస్ఈ భాస్కర్ మాట్లాడుతూ తాను రెండేళ్ల క్రితం ఇక్కడ విధులలో చేరానని, రెండేళ్లలో కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయని, విద్యుత్ సమస్య తలెత్తకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ , గ్రంథాలయ చైర్మన్ రామన్ గౌడు , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ , మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్ , ఎంపీపీలు , జెడ్పీటీసీలు , విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

• సీపీఎం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి



ధరూర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో గత 14రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు సీపీఎం జిల్లా కార్యదర్శి మద్దతు తెలిపి మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి తక్షణమే సమ్మె విరమింపజేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సీపీఎం పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుంచి వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్నారని నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రొహిబేషన్ కాలం ఏప్రిల్ 2022 కే పూర్తయిందని, అయినప్పటికీ మరో సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జీవో తీసుకువచ్చిందని ఆ గడువు కూడా 2023 ఏప్రిల్ 11వ తేదీతో ముగిసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీని విస్మరించడంతోనే వారు సమ్మెకు దిగారన్నారు. తెలంగాణలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వ్యవస్థ ఉండకూడదన్న ముఖ్యమంత్రి హామీలు ఆచరణలో అమలుకు నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. స్థానిక సంస్థల్లో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకమైందని వెంటనే రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాల నుంచి కారుణ్య నియామకాలు చేపట్టాలని పేర్కొ న్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యద ర్శులకు పదోన్నతి కల్పించాలన్నారు. జీవో నెంబర్ 317 వల్ల నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యమాలను అణ చి వేసే విధంగా బెదిరింపులకు పాల్పడుతూ తొలగిస్తామనినోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పం దించి తక్షణమే వారి యూనియన్ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు.అలాగే జోగులాంబ గ ద్వాల జిల్లా వివిధ గ్రామాల పంచాయతీ కార్య దర్శులు చేస్తున్న సమ్మెకు యూత్ ఫర్ పబ్లిక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వీ శేషు సంఘీభావం ప్రకటించి జూనియర్ ,ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, నాయకులు సవ రన, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాయావతి శకం ప్రారంభం : బీఎస్పీ నాయకులు



ఇటిక్యాల/ధరూర్ : బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధినేత్రి మాయావతి శకం తెలంగాణ రాష్ట్రం నుంచే ప్రారంభమైందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఎంజీ కృష్ణ, బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు ఎస్. బండారి రాజు అన్నారు. గురువారం ఇటిక్యాల మండ లంలోని ఎర్రవల్లి చౌరస్తాలోని ఎంజీ భవన్‌లో, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వేర్వేరుగా వారు మాట్లాడారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు మతిస్థిమితం లేకుండాపోయిందన్నారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీల రిజర్వేషన్ లను తొలగిస్తామన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాటలను బీఆర్ఎస్ నాయకులు ఎందుకు ఖండించ లేదన్నారు. దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు బయట పెట్టని బీఆర్ఎస్ నాయకులు .. బేహేన్ మాయావతిని విమర్శిస్తారా.. అని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ లో బీజేపీతో దొబూచులాడింది బీఆర్ఎస్ నాయకులేనని అన్నారు. బీజేపీకి తోక పార్టీలా బీఆర్ఎస్ వ్యవహరి స్తుందనడానికి ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలన్నారు. ఆదివారం హైదరా బాదులో జరిగిన తెలంగాణ భరోసా సభను చూసి పాలకులకు మతిస్థిమితం పోయి.. వారు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియకుండా పోయిందని ఎద్దేవాచేశారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలో కులాలు, మతాలు, రిజర్వేషన్‌లపై చిచ్చురేపితే బీఆర్ఎస్ నాయకులు మౌనంగా ఉండటంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పదే పదే విమర్శలకు పాల్పడితే గువ్వల బాలరాజుకు తీవ్ర పరిణామాలను చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో ఇటిక్యాల మండల అధ్యక్షుడు పీ.తిరుపాల్, ప్రధాన కార్య దర్శి ఉపెందర్, ధర్మవరం రాముడు,ఆకేపొగు లక్ష్మన్న,కొండేరు బీసన్న,సురేశ్ కుమార్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, నియోజకవర్గం కార్య దర్శి చింతరేవుల మునిస్వామి, గట్టు మండల అధ్యక్షుడు వాసు, ధరూర్ మండల అధ్యక్షుడు ప్రకాష్, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెలాఖరు వరకు పనులు పూర్తి చేయాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : మన ఊరు, మన బడి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలలో చేపట్టిన సబ్ సెంటర్ల నిర్మాణ పనులను ఈ నెల చివరి నాటికీ పూర్తి చేసి ప్రారంబోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో పంచాయతీ రాజ్. డీఈలు ,ఏఈలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన ఊరు, మనబడి కార్యక్రమం ద్వారా సూచి ంచిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాల ఆదేశించారు. పాఠశాలలో టాయిలెట్లు, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన 24 పాఠశాలలకు గాను మూడు ప్రారంభించుకున్నామని, ఇంకా 5పాఠశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన వాటిలో పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలలలో మొ క్కలు నాటిం చాలని, పెయింటింగ్, పాత్ వే పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. స్కూల్ వారీగా పనులు పూర్తిచేసి ఆన్లైన్ రికార్డు నమోదు చేయా లన్నారు. మండలం వారీగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు - మన బడి కింద ఇంకా మొదలు పెట్టని నిర్మాణ పను లు ప్రహ రీ, కిచెన్ షెడ్ , టైలెట్స్ నిర్మాణ పనులు మొదలు పెట్టి త్వరగా పూర్తి చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లో పల్లె దావఖాన నిర్మాణ పనులు, సబ్ సెంటర్ వారీగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ఇసుక సమస్య లేకుండా చూడాలని, కొత్త గా మంజూరైన సబ్ సెంటర్ల పనులు రెండు నెలల్లో పూర్తయ్యేటట్లు చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ , డీఈ రవీందర్, ఈ ఈ ఆంజనేయులు, డీఈ సలీం, ఏఈ పాల్గొన్నారు.

ఉత్తీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణం

ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు 10/10 ఉతీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణ మని _ కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం కల్లెక్టరేట్ సమావేశం హాల్‌లో జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ రేసిడేన్షియాల్‌లో చదివిన విద్యార్థులు, పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ పలితాలు సాదించిన విద్యార్థి, విద్యార్థినులకు పుస్తకాలు బహుకరించి అభినందించారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యు త్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాటశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో శాలు వాతో సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో జిల్లా 10/10 సాధించడం సంతో షంగా ఉందని, ఇదే స్ఫూర్తితో పై చదువుల్లో ర్యాంకులు సాదించాలని అన్నారు. కార్యక్రమములో డీఈఓ సిరాజుద్దీన్ , ఎం.ఈ.ఓ లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాహసీల్దార్‌కు వినతి



ధరూరు : హైదరాబాదులో జరిగే వీఆర్ఏల ధర్నా కార్యక్రమానికి హాజరవ్వడానికి ఒకరోజు సెలవు కావాలని వీఆర్ఏలు కోరారు. గురువారం స్థానిక తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హామీ మేరకు జేఏసీ ఆధ్వర్యంలోని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వెళ్తున్న కారణంగా సెలవు కావాలని తాహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్, ఆంజనేయులు, తిమ్మప్ప , నాగేంద్రమ్మ, ఉమా , దేవేంద్రమ్మ , వీరేష్ , రాజేష్ , నర్సిములు, తిప్పన్న, సవరప్ప తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విగ్రహం ఏర్పాటు చేయాలి

ధరూర్ : మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు విగ్రహం ఏర్పాటు చేయాలని బడుగు బలహీన వర్గాలు, బహుజన నాయకులు, ఆయన కుటుంబ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. గద్వాల జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేస్తూన్న సంత బజార్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

గాలి,వానకు విరిగిన విద్యుత్ స్థంభాలు

- విద్యుత్ సరఫరా నిలిపివేత



ధరూర్ : గద్వాల మండలంలో గురువారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులు, భారీ వర్షానికి మర్లపల్లి మధ్యలోని ఓ పొలంలో రెండు విద్యుత్ స్థంభాలు విరిగిపడ్డాయి. దీంతో గద్వాల్ నుంచి బిజ్వారంకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మల్దకల్ విద్యుత్ ఏఈ దుర్గాప్రసాద్, బిజ్వారం విద్యుత్ లైన్ మెన్ తేజనాయక్ సిబ్బందితో కలిసి విద్యుత్ స్తంభాలు పడ్డ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గద్వాల్ నుంచి బిజ్వారం సబ్ స్టేషన్ కు వచ్చే విద్యుత్‌ను సాధ్యమైనంత వరకు విద్యుత్ సరఫరా చేసే విధంగా కృషి చేస్తామని ఏఈ,లైన్ మెన్‌లు తెలిపారు. విద్యుత్ అంతరాయానికి బిజ్వారం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు సహకించాలని కోరారు. వీరి వెంబడి బూడిద పాడు సబ్ స్టేషన్ లైన్ మెన్ రాము, ఆపరేటర్ వెంకటన్న ఉన్నారు.

పోస్ట్ కార్డ్ ఉద్యమం ..



ధరూర్ : వీఓఏలను ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని గద్వాల్ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవన్ వద్ద చేపట్టిన సమ్మె గురువారంనాటితో 25వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేశారు. వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుంచి ఐడి కార్డులు ఇవ్వాలని,వీఓఏల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. వేతనాలు నేరుగా వీఓఏల వ్యక్తి గత ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షుడు తిమ్మప్ప, లక్ష్మన్న, వెంకటేష్ , శ్రీను, రాధమ్మ, బీసమ్మ , సుధాకర్‌లతో పాటు పెద్దమొత్తంలో వీఓఏలు పాల్గొన్నారు.

సేవలందించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం..

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడంలో సిబ్బంది అలసత్వం వహిస్తున్నట్లు స్థానికులు, రోగులు పేర్కొంటున్నారు. వైద్య సిబ్బంది అలసత్వం కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని, జిల్లా ఆసుపత్రిలో రోజు పదుల సంఖ్యలో ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు.అయితే పుట్టిన వెంటనే టీకాలు వేయాల్సి ఉండగా సిబ్బంది గురువారం ఉదయం 11గంటలకే గదికి తాళం వేసి వెళ్లడంతో చిన్నారుల తల్లులు తమ చంటి బిడ్డలను ఎత్తుకొని టీకా వేసే గది ముందు పడిగాపులుగాయడం కొసమెరుపు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అలసత్వం ప్రదర్శిస్తున్న వైద్య సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.